కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



శ్రీ శంకరాచార్య విరచిత

భ్రమరాంబ అష్టకమ్

- భావార్థముతో -


శ్రీరస్తు

శుభమస్తు





అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A., గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

శ్రీ భ్రమరాంబ అష్టకమ్ - భావార్థముతో -

01. చాంచల్యారుణ లోచనాంచితకృపాం చంద్రార్ధ చూడామణిం
చారుస్మేరముఖాం చరాచరజగత్ సంరక్షిణీం తత్పదామ్।
చంచచ్చంపక నాసికాగ్ర విలసన్ముక్తామణీ రంజితాం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥

చంచలములు, ఎర్రనివి, దయతో నిండినవి అగు కన్నులు కలది - అర్ధ చంద్రుని చూడామణిగా ధరించినది - చిరునవ్వుతో అందమైన ముఖము కలది - చరాచర ప్రపంచము నంతటినీ సంరక్షించునది - " తత్ " అను పదమునకు అర్థమైనది - సంపెంగపువ్వు వంటి ముక్కు చివరన ముత్యము నలంకరించు కున్నది - శ్రీశైలమునందు నివసించునది, భగవతియైన శ్రీమాతను ధ్యానించు చున్నాను.

- - - --- - - -

02. కస్తూరీ తిలకాంచితేందు విలసత్ప్రోద్భాసి ఫాలస్థలీం
కర్పూరద్రవ మిశ్రచూర్ణ ఖదిరామోదోల్ల సద్వీటికామ్।
లోలాపాంగ తరంగితైరతి కృపాసారై ర్నతానందినీం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥

కస్తూరి తిలకము శోభిల్లుచున్న నొసటి ప్రదేశము కలది, కర్పూరము - సున్నము - వక్కలతో సుగంధ భరితమైన తాంబూలమును సేవించు చున్నది, చంచలమైన కటాక్షముల ద్వారా వర్షించు కృపారస వర్షములచే భక్తులను ఆనందింప చేయునది, శ్రీశైలమునందు నివసించునది, భగవతియైన శ్రీమాతను ధ్యానించుచున్నాను.

- - - --- - - -

03. రాజన్మత్త మరాలమంద గమనాం రాజీవ పత్రేక్షణాం
రాజీవప్రభవాది దేవమకుటైః రాజత్పదాం భోరుహామ్।
రాజీవాయత పత్రమండిత కుచాం రాజాధి రాజేశ్వరీం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥

మదించిన హంసవలే నడచునది, తామర రేకుల వంటి కన్నులు కలది, బ్రహ్మ మొదలగు దేవతలచే నమస్కరింపబడు పాద పద్మములు కలది, విశాలమైన తామర రేకులతో అలంకరింపబడిన స్తనములు కలది, రాజాధిరాజులను కూడ శాసించునది, శ్రీశైలమునందు నివసించునది, భగవతియైన శ్రీమాతను ధ్యానించు చున్నాను.

- - - --- - - -

04. షట్తారాంగణ దీపికాం శివసతీం షడ్వైరివర్గాపహాం
షట్చక్రాంతర సంస్థితాం వరసుధాం షడ్యోగినీ వేష్టితామ్।
షట్చక్రాంచిత పాదుకాంచిత పదాం షడ్భావగాం షోడశీం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥

నక్షత్రములవలే ప్రకాశించు ఆరు అక్షరముల మంత్రము నందు వెలుగొందు చున్నది, మల్లిఖార్జునుని భార్యయైనది, అరిషడ్వర్గములను నశింపచేయునది, మూలాధారము మొదలగు ఆరు చక్రములలో నుండునది, అమృతరూపమైనది, కాకిని మొదలగు ఆరు యోగినులచే చుట్టబడినది, ఆరు చక్రములు శోభిల్లు పాదుకలు ధరించిన పాదములు కలది, పుట్టుక మొదలగు ఆరు భావములను తొలగించునది, పదహారు అక్షరముల మంత్రస్వరూపమైనది, శ్రీశైలమునందు నివసించునది, భగవతియైన శ్రీమాతను ధ్యానించు చున్నాను.

- - - --- - - -

05. శ్రీనాథాదృత పాలిత త్రిభువనాం శ్రీచక్రసంచారిణీం
గానాసక్త మనోజయౌవన లసద్గంధర్వ కన్యాదృతామ్।
దీనానామతివేల భాగ్యజననీం దివ్యాంబరాలంకృతాం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥

విష్ణువుచే ఆదరించబడుచూ మూడు లోకములను పాలించుచున్నది, శ్రీచక్రము నందు సంచరించుచున్నది, యువతులైన గంధర్వకన్యలచే పాటలు పాడుచూ సేవింప బడుచున్నది, దీనులకు మిక్కిలి భాగ్యము నిచ్చునది, దివ్య వస్త్రములను ధరించినది, శ్రీశైలమునందు నివసించునది, భగవతియైన శ్రీమాతను ధ్యానించు చున్నాను.

- - - --- - - -

06. లావణ్యాధిక భూషితాంగలతికాం లాక్షలసద్రాగిణీం
సేవాయాత సమస్తదేవవనితా సీమన్త భూషాన్వితామ్।
భావోల్లాస వశీకృతప్రియతమాం భండాసురచ్ఛేదినీం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥

అధిక సౌందర్యవంతమైన శరీరము కలది, లక్కవలే ఎర్రనైనది, నమస్కరించు దేవతాస్త్రీల తలలపైనున్న ఆభరణములతో ప్రకాశించుచున్నది, అనురాగముచే పరమేశ్వరుని వశీకరింప చేసుకున్నది, భండాసురుని సంహరించినది, శ్రీశైలమునందు నివసించునది, భగవతియైన శ్రీమాతను ధ్యానించు చున్నాను.

- - - --- - - -

07. ధన్యాం సోమ విభావనీయ చరితాం ధారాధర శ్యామలాం
మున్యారాధనమోదినీం సుమ నసాం ముక్తి ప్రదానవ్రతామ్।
కన్యాపూజన సుప్రసన్న హృదయాం కాంచీ లసన్మధ్యమాం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute

ధన్వరాలు, చంద్రునిలో ధ్యానింపదగిన చరిత్రము కలది, మేఘము వలే నల్లనైనది, మునులు చేయు ఆరాధనలతో సంతోషించునది, మహాత్ములకు ముక్తినిచ్చునది, కన్యకా పూజలు చేయువారి యందు ప్రసన్నమైన హృదయము కలది, ఒడ్డాణముతో ప్రకాశించు నడుము కలది, శ్రీశైలమునందు నివసించునది, భగవతియైన శ్రీమాతను ధ్యానించు చున్నాను.

- - - --- - - -

08. కర్పూరాగరు కుంకుమాంకిత కుచాం కర్పూర వర్ణస్థితాం
కృష్టోత్కృష్టసుకృష్ట కర్మదహనాం కామేశ్వరీం కామినీమ్।
కామాక్షీం కరుణా రసార్ద్రహృదయాం కల్పాంతరస్థాయినీం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥

కర్పూరము, అగరు, కుంకుమలు పూయబడిన వక్షస్థలము కలది - కర్పూరము వంటి శరీరచ్ఛాయ కలది - అన్ని విధములైన కర్మలను దహించివేయునది - శివుని భార్యయైనది - కోరికలు కలది - మన్మథుని తన కన్నులలో నింపుకున్నది - కరుణతో నిండిన హృదయము కలది - ప్రళయకాలము నందు కూడా స్థిరముగా నుండునది - శ్రీశైలమునందు నివసించునది, భగవతియైన శ్రీమాతను ధ్యానించు చున్నాను.

- - - --- - - -

09. గాయత్రీం గరుడధ్వజాం గగనగాం గాంధర్వగానప్రియాం
గంభీరాం గజగామినీం గిరిసుతాం గంధాక్షతాలంకృతామ్।
గంగాగౌతమగర్గ సంనుతపదాం గాం గౌతమీం గోమతీం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥

శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥

స్తుతించువారిని రక్షించునది, జెండాపై గరుడ చిహ్నము కలది, ఆకాశము నందు సంచరించునది, గంధర్వ గానమును ఇష్టపడునది, గంభీరమైనది, గజగమనము కలది, హిమవంతుని కుమార్తెయైనది, గంధము - అక్షతలతో అలంకరింపబడినది, గంగ - గౌతమ మహర్షి - గర్గుడు మొదలగు వారిచే స్తుతించబడు పాదములు కలది, గోవు - గౌతమి - గోమతి స్వరూపిణియైనది, శ్రీశైలమునందు నివసించునది, భగవతియైన శ్రీమాతను ధ్యానించు చున్నాను.

- - - --- - - -

- - ఇతి “ శ్రీ భ్రమరాంబాష్టకమ్ ” సంపూర్ణమ్ - -

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute








(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)